# సాంఘికశాస్త్రములో "ఏ" గ్రేడు సాధించుటకు సూచనలు

BY
K. SURESH
&
K. S. V. KRISHNA REDDY

# పదవ తరగతి సాంఘిక శాస్త్రములో ఏ గ్రేడు సాధించుటకు సూచనలు




*"Success needs 99% of perspiration and 1% of inspiration"*

**- Thomas Alva Edison**




1. పబ్లిక్ పరీక్షలు కూడా వార్షిక పరీక్షలవంటివే. వాటి గురించి అనవసర ఆందోళన చెందనవసరం లేదు.
2. పరీక్షా కేంద్రానికి పరీక్షా సమయానికి 30 నిముషములు ముందుగానే చేరుకోవాలి.
3. ప్రతీ ప్రశ్నకూ సమాధానమును పాయింట్ల రూపంలోనే వ్రాయాలి.
4. ప్రతీ 4 మార్కుల ప్రశ్నకూ 8 పాయింట్లు, ప్రతీ 2 మార్కుల ప్రశ్నకూ 4 పాయింట్లు వ్రాయవలెను.
5. అన్ని 1 మార్కు ప్రశ్నలూ ఒకే పేజీలో వ్రాయవలెను.
6. మీరు బాగా చదివి వ్రాయగలిగిన ప్రశ్నలకే ముందుగా జవాబులు వ్రాయుట మొదలుపెట్టవలెను.
7. చేతివ్రాత మొదటి పేజీ నుండి చివరి పేజీ వరకూ అందముగా, అర్థం అయ్యే రీతిలో ఉండవలెను.
8. ప్రతీ పేజీ నందు జవాబులు వ్రాసే ముందు ఒక స్కేలు మందముతో ఎడమ చేతి వైపున మార్జిను గీయవలెను.



9. కాలములు, తేదీలు, సంవత్సరములు, ఇతర డేటాలు మీకు సందేహమున్నప్పుడు వ్రాయరాదు.
10. ఏ ప్రశ్ననూ పేజీ చివరన మెదలు పెట్టరాదు. ప్రతీ పేజీ చివర ఒకటి రెండు లైన్లు పట్టే స్థలాన్ని వదిలిపెట్టాలి.



11. జవాబు పత్రమునందు కొట్టివేతలు, దిద్దివేతలు ఉండరాదు. ఒకవేళ మీరు వ్రాసిన సమాధానము తప్పు అయినచో తప్పు సమాధానముపై అడ్డముగా గీత గీయవలెను. అక్కడ తప్పు జవాబు అని వ్రాయవలెను.
12. రెండు మార్కుల ప్రశ్నకు సమాధానము కనీసం సగం పేజీకి తగ్గకుండా వ్రాయవలెను.
13. ప్రశ్నా పత్రములో ఇచ్చిన ప్రశ్నను మరళా జవాబు పత్రములో వ్రాయరాదు. కేవలం జవాబును మాత్రమే పాయింట్ల రూపంలో వ్రాయవలెను.
14. మ్యాప్ పాయింటింగ్ నందు పార్టు ఏ గానీ, పార్టు బి నందు గానీ ఏదో ఒకే పార్టునందు అంశములను మాత్రమే గుర్తించవలెను. రెండింటిలో అంశములు గుర్తించదలచిన ఎడల రెండవ మ్యాపును ఇవ్వమని ఇన్విజిలేటరును అడగవలెను. లేనిచో రెండు పార్టుల నందు అంశములను వేరు వేరు రంగుల పెన్నులతో గుర్తించవలెను.



15. పరీక్ష మొదలయ్యే ముందు దీర్ఘ శ్వాసలు తీసుకోవలెను. టెన్షన్ వలన మన శరీరంలో ఆక్సిజన్ తగ్గుతుంది. దీర్ఘ శ్వాసల వలన శరీరంలో ఆక్సిజన్ పెరిగి టెన్షన్ తగ్గుతుంది
16. ముఖ్యమైన తేదీలు, పేర్లు, బిరుదులు, సంఘటనలను కొటేషన్లలో ఉంచవలెను.
17. పరీక్షా పత్రమునందు దేవుని పేర్లు, విజ్ఞాపనలు, మత సంబంధమైన చిహ్నాలు మొ. నవి వ్రాయరాదు.
18. మీరు జవాబు వ్రాసే ప్రశ్న నెంబరును మార్జినుకు ఎడమవైపున స్పష్టంగా వ్రాయవలెను.



19. జవాబునందు వ్రాసే పాయింట్లను మార్జినుకు కుడివైపున వ్రాయవలెను.
20. అన్ని ప్రశ్నలకూ సమాధానములు వ్రాయుట పూర్తి అయిన తరువాతే అదనపు సమాధానములు వ్రాయవలెను. అదనపు సమాధానములు అని హెడ్డింగ్ పెట్టవలెను.
21. 4 మార్కుల ప్రశ్నకు ఒక పేజీకి తగ్గకుండా సమాధానము వ్రాయవలెను.
22. ప్రతీ ప్రశ్నకూ తగిన హెడ్డింగ్‌ను, సైడ్ హెడ్డింగ్‌లను వ్రాయవలెను.
23. 1వ పేపరు నందు ఇవ్వబడే ప్రపంచ పటము map కొరకు ఆఫ్రికా, యూరప్ మరియు దక్షిణ అమెరికాలోని దేశాలను ఎక్కువగా ప్రాక్టీసు చేయవలెను.



24. జవాబు పత్రములను ఇన్విజిలేటరుకు ఇచ్చేముందు అన్ని ప్రశ్నలకూ సమాధానములు వ్రాసామో లేదో, ప్రశ్న నెంబర్లు, బిట్ పేపరునందు మల్టిపుల్ చాయిస్ బిట్లు, మ్యాచింగ్, ఖాళీలు అన్నీ వ్రాసామో లేదో పరిశీలించవలెను.
25. బిట్ పేపరునందు మల్టిపుల్ చాయిస్ బిట్లకు రెండు అంత కంటే ఎక్కువ సమాధానములు వ్రాయరాదు. సరియైన సమాధానమును మాత్రమే బ్రాకెట్ల యందు గుర్తించవలెను.




"Take up one idea. Make that one idea your life. Think of it, dream of it, live on that idea. Let the brain, muscles, nerves, every part of your body be full of that idea, and just leave every other idea alone. This is the way to Success…" **- Swamy Vivekananda.**

K. S. BOOKS BY K. SURESH - 9441775926